

శ్రీకోదణ్డరామ గద్యమ్

శ్రీకోదణ్డరామగద్యమ్

శ్రీమత్తిరుమల లక్ష్మీకుమార తాతాచార్య

రామానుజం గురుం వన్దే సీతాంచ చిద్రూపిణీం
శ్రీరామం పరబ్రహ్మం మారుతిం భక్తాగ్రణీం

రామః

జీవన్ముక్తానాం స్వానుభూతి స్వరూపః - కృపావశాత్ వేంకటాద్రి
పాదే భక్తేభ్యో శాశ్వత సన్నిధానం కల్పిత కరుణాసాగరః - అవ్యక్త
బ్రహ్మణం సాకారం కర్తుం సీతాం దక్షిణే - జ్ఞానార్థిభిః సుజ్ఞానం
దాతుం వామే రామానుజం - అతులిత బలవతామపి రఘువీరస్య
దాస్యమేకో గతిరితి ద్రష్టుం బద్ధాఞ్జలి ధృత ఆంజనేయం పురతః
స్థాపిత శ్రీపతిక్షేత్రవాస కోదణ్డరామః - శ్రీ భాష్యకార సంశయ
నివృత్తికరణార్థే సాక్షాత్ వేంకటనాథేన తాతేతి సంబోధిత
శ్రీశైలపూర్ణేనకృత రామాయణ వ్యాఖ్యానస్య ప్రత్యక్ష శ్రోతః - ఆశ్రిత
మందారః - ప్రపన్నపారిజాతః - సమస్త కళ్యాణ గుణాభిరామః
సుప్రీతో సుప్రసన్నో భవితుం

రామం

అరవిన్దదళాయతాక్షం - ఆజానుబాహుం - ఇన్దువదనం -
ఈషత్ప్రఫుల్లసరసీరుహాభపాదం - ఉదారాంగం - ఊర్ధ్వరేతం - ఋషినుతం -
ఏకపత్నీవ్రతేస్థిరం - ఐశ్వర్యదాతం - ఓంకార రూపం - ఔదార్య కారుణ్య కృపా
సముద్రం - అంబుజోద్భవనుతం - కమనీయగాత్రం - ఖరదూషణారిం -
గురువాక్యపాలం - ఘనరాక్షసానాం ఫాలాగ్ని నేత్రం - ఙం - చన్దనాలంకృత
అతిరమ్యరూపం - ఛన్దోవన్దితం - జగదానందకారకం - ఝూఙ్కృత మంజీర శోభిత
పాదం - ఇఙ్గుదీవృక్షస్య ఛాయే శయానం - టఙ్కారేణ అరిహరం - ఠక్కారావణ
మర్దనం - డుణ్డుక దానవ వంశనాశం - ఢఙ్కావాహననుతం - ణఃహరిం -
తర్కాతీతం - థుర్వాసుర భయంకరం - దయానిధిం - ధర్మావతారం -
నయనానందం - పరాత్పరం - ఫాలాక్షభక్తం - బాలార్కసదృశం - భవభయహరం
- మునిజనపాలం - యోగగమ్యం - రమాకళత్రం - లక్ష్మీనివాసం - వర్ణాతీతం -
శారఙ్గపాణిం - ష్ట్యూమార్కనయనం - సీతాముఖాంభోరుహచఞ్చరీకం -
హిరణ్యగర్భం - క్షేమకరం

శిరసాప్రణమ్య

ರಾಮೇಣ

మత్స్యరూపధరేణదత్త కరావలంబేన బ్రహ్మోభవత్ సృజితుం సమర్థః -
కూర్మరూపేణ వాసవాదిసురాః అమృతం దత్తవన్తః - మోహినీరూపేణదర్శిత
చాతుర్యేణ అభువన్ దైత్యరాక్షసాది విష్ణుప్రభుత్వ విముఖా: అమృతం ప్రాప్తుం
అసమర్థాః - వరాహరూపేణ చతుర్దశభువనాః హిరణ్యాక్షస్య ధౌర్త్యాత్ రక్షితాః -
నృసింహరూపేణ ద్వంద్వాతీతమరణ వరబలగర్విత హిరణ్యకశిపుః హతః -
త్రివిక్రమపాదస్పర్శేన బలిరభవత్ త్రిభువన విజయమోహముక్త విష్ణుభక్తః -
నరరూపేణ - ధర్మావతారేణ - తపసార్జిత వరబలగర్వమోహిత కుటిలరావణ వధేన
- ధర్మో రక్షతి రక్షితః ఇతి స్థాపితః - వాసుదేవ రూపేణ ఆశ్రితరక్షణార్థే
కంసాదిరాక్షసాః హతాః - కాళీయః నిర్వాసితః - ద్రౌపదీమానం సంరక్షితః - యశోదా
చతురానన వాసవ ధృతరాష్ట్రాదీనాం అహమేవ ఈశ్వరమితి ప్రమాణాని దర్శితః -
సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజేతి పార్థాయ గీతాశాస్త్రం బోధితః -
నీచ దుర్యోధనాదీనాం హంతుం ధర్మాత్మాః పాండవాః రణధర్మాన్ ఉల్లఙ్ఘితుం
ఆదేశితాః - బుద్ధేన - పాతివ్రత్య కవచేన రక్షిత త్రిపురాసురాన్ హంతుం దుస్సంగ
దోషోపహిత యోషితాః ప్రలోభితాః - శ్రీపతిక్షేత్రవాస శ్రీకోదణ్డరామేణ
కలౌ భక్తాన్ అభయం ఆశ్వాసితః
ఇతి కీర్తయిత్వా

రామాయ

ఆగమోక్త పూజాయాః ప్రత్యామ్నాయ రూపేణ ఇదం మానసపూజాం కల్పయిత్వా -
తదజ్ఞే - కౌశిక కల్పిత పత్రపర్యంక శయనాయ భవతు ఇదం వన్దనమేవ ఆసనం -
పితుర్వచన నిర్దేశాత్ తాటకాం హంతుం కోణ్డోద్ధృత హస్తాయ ఇదం వన్దనమేవ
అర్ఘ్యం - ముని సతీ శాప విమోచనార్థే గౌతమాశ్రమ ప్రవేశిత చరణాయ ఇదం
వన్దనమేవ పాద్యం - దారాసమేతగౌతమేన సత్కృతాయ ఆచమనార్థం ఇదం
వన్దనం - హస్తే శివ కార్ముకం వీక్ష్య అద్య లభేతి సీతేతి మధురభావనయా వికసిత
ముఖారవిన్దాయ మధుపర్కం భవతు ఇదం వన్దనం - పితుః అనుజ్ఞానం ప్రతీక్షిత
వివాహమంగళ స్నాతాయ ఇదం వన్దనమేవ స్నానం - సకల భువన
సార్వభౌమోచిత వస్త్రాభరణ భూషితాయ భవతు ఇదం వన్దనమేవ వస్త్రయుగ్మం -
గృహస్థాశ్రమోన్ముఖాయ యజ్ఞోపవీతార్థం ఇదం వన్దనం -
సుగన్ధితపద్మమాలాధరాయాం సీతాయాం పాణి గృహీతాయ గన్ధార్థం ఇదం వన్దనం
- కస్తూరీ కుఙ్కుమ శోభిత మైథిలీ ముఖసన్దర్శితాయ భవతు ఇదం వన్దనమేవ
కస్తూరీతిలకం - అవాఙ్ముఖ జానకీకరార్పిత పుష్పమాలాధరాయ ఇదం వన్దనమేవ
పుష్పం - ధూప దీప పుష్పమాలాభిరలఙ్కృత కల్యాణ వేదికోపరి స్థిత సీతాపతయే
భవతు ఇదం వన్దనమేవ ధూపం - జామదగ్నేనుత భూమిజాసమేతాయ భవతు
ఇదం వన్దనమేవ కీర్తనం - అభిషేకార్థే హవిశ శేష భుక్తాయ ఇదం వన్దనమేవ
నైవేద్యం - దారాదత్త నిత్య తామ్బూలచర్విత రక్తాధర ముఖారవిన్దాయ
తామ్బూలం భవతు ఇదం వన్దనం - సార్వభౌమోచిత ఛత్రచామరధృత సౌమిత్రి
సహిత రథారూఢాయ సమస్త రాజోపచార రూపేణ ఇదం వన్దనమితి
షోడశవన్దనాన్సమర్పయిత్వా

రామాత్

కైకేయీదత్త వల్కలానాం స్మితాననేన స్వీకృత శాన్త రూపాత్ -
మనశ్శిలాయాస్తిలకో గణ్డపార్శ్వే మనివేశిత శృఙ్గార శేఖరాత్ -
సూర్పణఖయాః క్షుద్రకామం వీక్ష్య భ్రాతరం వరయితి హాస్యత్కృత
చతురాత్ - చతుర్దశ సహస్ర రాక్షస కళేబర భరిత భీభత్స రణరఙ్గ సృష్టి
కర్త్రాత్ - మైథిలీహరణకారణాత్ సకలసృష్టిం తర్జిత క్షణిక భయానకరూపాత్
- ఖగాయపి కైవల్యం కటాక్షిత కరుణాసముద్రాత్ - ముహూర్తేన రావణస్య
సమస్త సైన్యాన్ వినాశిత త్రయంబక సమాన వీరాత్ - రుగ్ణభ్రాతరం వీక్ష్య
రావణం విరథం కృత్వా రణరఙ్గాత్ బహిష్కృత రౌద్ర స్వరూపాత్ -
దేవానామపి అసంభవ అద్భుత కార్యాన్కృత ధర్మావతారాత్
ప్రసూతి నవరసభరిత సకల సృష్టి ఇతి ఘోషయిత్వా

రామస్య

సుదర్శనచక్రాది దివ్యాయుధాన్త్యజిత కోదణ్డధరస్య - మణిభూషణ కౌస్తుభ
పీతాంబరాన్త్యజిత చీరజటాధరస్య - మునివేషధరం భర్తారం వీక్ష్య
జీర్ణమలినవస్త్రాన్ స్వీకృత సకలదారిద్ర్యధ్వంశినీం హృత్ధరస్య - సేతు
నిర్మాణార్థే భృత్యం యాచిత సర్వాన్ లోకాన్ సుసంహృత్య పునర్స్రుష్టి
కర్తుం సమర్థస్య - సర్వబన్ధవిముక్తార్థే భృత్యస్య సాహాయ్యం ప్రతీక్షిత
సహస్రశిరనాగశయనస్య - హనుమేవగతిరితి ఋక్షరాజస్య వచనం శృత
సకలాపదహర్తారమితి నిగమనుతస్య - లక్ష్మణ ప్రాణ రక్షణార్థే ఓషధీం
ఆనేతుం కపిం ప్రేషిత సకలజీవ ప్రాణరక్షకస్య - త్వమాదిదేవః ఇతి కీర్తిత
పద్మాసన వాసవ భార్గవరామైః ఆత్మానం మానుషం మన్యే ఇతి ప్రతిభాషిత
నిజనరావతారస్య - ధర్మాదేవ భవతి సర్వలోక హితమితి స్థాపిత
అతుల్యవైభవ వైష్ణవావతారస్య
చరణౌ శరణం ప్రపద్య

రామే

త్యాగరాజ హృదయపఙ్కజ దినరాజ్ఞే - కైవల్యాత్ గోపవధూజన్మ
వరమితి స్వీకృత మునిజన వీక్షిత సౌన్దర్య నిధయే - తపసార్జిత
పుణ్యలోకాన్ పాదార్పిత సుతీక్ష్ణ శరభఙ్గ ద్వయోర్దర్శిత విశ్వరూపే -
జన్మాన్ ఉపేక్ష్య ధర్మనిష్ఠాపరాన్ శబరి గుహ గృధ్రరాజ
విభీషణాదీన్ సత్కృత ధర్మావతారే - తారా మన్దోదరీ సుమిత్రాభిః
జ్ఞానచక్షుషేణ వీక్షిత క్షీరాబ్ధి శయనే - యుద్ధేనిహత వానరాణాం
సుఖజీవనం పునః ప్రాసాదిత ఔదార్యశాలినే - అనుసరిత సమస్త
అయోధ్యావాసానాం ముక్తి ప్రదాయినే
రమయతు మనమితివరం ప్రార్థయన్ మామ్ ఇదం దోషోపహిత
వాక్యేన త్వాం కీర్తయితుముద్యమిత అజ్ఞానినం లక్ష్మీకుమార
తాతాచార్య శర్మాణం అస్య శ్రోతౄణాం పాఠకానాంశ్చ

హేరామ

హే అచ్యుత అనన్త గోవిన్దేతి సర్వకార్యారంభే వన్దిత - హే కేశవ
నారాయణాది ద్వాదశనామభిర్నిత్యపూజ్య - హే
తంత్రిణీమూలనాథాది ద్వాదశనిత్యసూరిభిః పరివృత వాసుదేవ -
హే ఆముక్తమాల్యదావల్లభ - హే సర్వజనేభ్యో ముక్తిమంత్రదత్త
యతిరాజ వన్ద్య - హే త్యాగరాజాది సమస్త భాగవతార్చిత - హే
శ్రీశైలపూర్ణాది ఆచర్యైః సత్కృత -
హే శ్రీపతిక్షేత్రవాస శ్రీకోదణ్డరామ
ప్రసీద శరణాగతిం

మఙ్గళాశాసనపరై మదాచార్య పురోగమై
సర్వైశ్చపూర్వైరాచార్యైః సత్కృతాయాస్తు మఙ్గళం

భావార్థ ప్రదీపిక

రామః..... సుప్రీతో సుప్రసన్నో భవితుం | రామం.... శిరసాప్రణమ్య | రామేణ....కీర్తయిత్వా | రామాయ....షోడశవస్త్రనాన్నమర్పయిత్వా | రామాత్..... ఘోషయిత్వా | రామస్య.....చరణౌ శరణం ప్రపద్య | రామే......పాతకానాంశ్చ | హే రామ....ప్రసీద శరణాగతిం ||

ఇది కేవలం ఒకటే వాక్యం. దీనిలో వ్యాకరణం నిర్వచించిన ఎనిమిది విభక్తులతో రాముడి గురించి చెప్పబడింది. వర్ణించటానికి ఇంకో విభక్తి లేదు. కనుక ఇలా కూర్చిన కృతి సంపూర్ణం అని భావించి, తెలుగు వాఙ్మయంలో ఉదాహరణ కావ్యమనే పేరుతో చాలామంది కవులు ప్రసిద్ధ పద్యకావ్యాలు రచించారు. ఇక్కడ సంస్కృతంలో గద్యరూపంలో రూపొందించటం జరిగింది. ఈ భావార్థప్రదీపిక తెలుగులో అనువదించిన ఉదాహరణ గద్య కాదు. సంస్కృతంతో ఎక్కువ పరిచయంలేనివారు భావమూ, కఠిన పదాల అర్థాలూ తెలుసుకోవటానికి కూర్చబడిన రచన. ఈ వ్యావహారిక రచనలో సంస్కృత గద్యలోలాగా ప్రతిభాగంలో ఆయా విభక్తులని ఉపయోగించలేదు.

రామః

రాముడు జీవించే ముక్తి సాధించిన మహనీయుల అనుభూతి. తన కృపకు తానే లొంగి, తిరుమల కొండ దిగువన భక్తుల కోసం శాశ్వతంగా సన్నిధి ఏర్పరిచిన కరుణాసాగరుడు, రాముడు. సామాన్యులకు కనపడని తన బ్రహ్మ స్వరూపాన్ని ఆకారంగల దైవంగా చేయటానికి సీతను కుడివైపున, జ్ఞానం కావాలనే కోరిక కలవారికి సరియైన జ్ఞానం ప్రసాదించటానికి రామానుజులను[1] ఎడమవైపున, అంతులేని బలం గలవారికి సైతం రఘువీరుని దాస్యమే గతి అని చూపటానికి చేతులు జోడించి నుంచున్న ఆంజనేయుని ఎదురుగాను ఏర్పరిచిన తిరుపతిలోని కోదండరాముడు. శ్రీమద్రామానుజాచార్యులవారి సంశయాలని తీర్చటానికి సాక్షాత్తు వేంకటేశ్వర స్వామి చేత తండ్రీ అని పిలిపించుకున్న తిరుమల నంబి చేసిన వాల్మీకి రామాయణ వ్యాఖ్యానానికి[2] ప్రత్యక్ష శ్రోత కూడా. ఆశ్రితులకు మందారమై, నువ్వేగతి అనేవాళ్ళకి పారిజాతమై సద్గుణాలిచ్చే రాముడు ప్రసన్నుడు అవటానికి

[1]భాష్యకారులు, యతిరాజులు అనేపేర్లతో ప్రసిద్ధమైన రామానుజాచార్యులవారు ఆదిశేషుడైన లక్ష్మణుని అవతారమని శ్రీవైష్ణవ సాంప్రదాయం

[2]శ్రీశైలపూర్ణుడని పేరుగల తిరుమల నంబిని పిల్లవాడి రూపంలో వచ్చిన వేంకటేశ్వరుడు తాతా (తండ్రీ) అని పిలిచాడని, ఆయన దేవాలయంలో తన పూజలకు అడ్డు రాకుండా రోజూ కొండ దిగివచ్చి అలిపిరి దగ్గర భాష్యకారుల కోసం రామాయణ వ్యాఖ్యానం చేసారని శ్రీవైష్ణవ సాంప్రదాయం.

రామం

తామరపూవు రేకువంటి కన్నులు, మోకాలు దాటిన పొడుగైన చేతులు, చంద్రునివంటి మొఖం, అరవిరిసిన తామరపువ్వు కాంతితో మెరిసే పాదాలు, అందమైన శరీరభాగాలు ఉన్న రాముని, పైకెగసిన కుండలినీ శక్తికలిగి, ఋషులు పొగడ, ఒకే భార్య ఉండటం అనే వ్రతం తప్పక, అందరికీ ఐశ్వర్యం ఇచ్చే ఓంకార రూపుని, సముద్రమంత ఔదార్యం కరుణా కృపా కలవాని, బ్రహ్మ (పద్మములో పుట్టిన) పూజించిన మనోహర శరీరుని, ఖరదూషణుల శత్రువై, తండ్రి (గురువు) మాటదాటని, గొప్ప రాక్షసులకు మంటలు కురుపించు కన్నైన (నుదుట ఉన్న శివుని మూడవ కన్ను) జ్ఞానస్వరూపుని (జం), చందనంతో అలంకరించుకున్న సుందర శరీరుని, వేదాలు నమస్కరించగా, ఈ జగత్తు ఆనందానికి కారకుడై, ఝుమ్మని శబ్దం చేసే కడియం ధరించిన పాదం కలవాని, గార చెట్టు నీడలో[3] నిదురించినవాని, వింటినారి శబ్దంతో శత్రువులను చంపినవాని, మాయావి (ఠక్క) యైన రావణుని చంపి, కౄర (ఢుణ్ఢుక) దానవుల వంశం నాశనం చేయగా - వృషభ (ఢక్క) వాహనుడు(శివుడు) పొగడినవాని, పాపములు (ఐః) హరించువాని, ఊహకు (తర్క) అందనివాని, పరులని హింసించే అసురులకు (ధుర్వాసుర) భయం కలిగించు దయానిధిని, తానే ధర్మమై చూడగానే ఆనందమిచ్చేవాణ్ణి, స్వర్గానికిపైన

[3]వాల్మీకి రామాయణంలో రాముడు గంగాతీరంలో గుహుణ్ణి కలిసాక గారచెట్టు (ఇఙ్గుదీవృక్షం) నీడలో నిద్ర పోయాడు.

ఉండేవాణ్ణి (పరాత్పరం) శివ(ఫాలాక్ష)భక్తుని, ఉదయసూర్యునిలా (బాలార్క) కనపడి లోకభయం (భవభయ) హరించే ముని రక్షకుని, యోగులకు లభించే రమాపతిని, లక్ష్మికి నివాసమై వర్ణింప సాధ్యం కానివాని, శారఙ్గమనే విల్లు చేతిలోగల చంద్రసూర్యులు (ష్ట్యామార్క) కన్నులుగా కలవాని, సీత ముఖమనే పద్మానికి తుమ్మెదయైనవాని, వేదములు వర్ణించిన సృష్టి కారకుని (హిరణ్యగర్భుని), క్షేమకరుని పూజించి[4]

రామేన

మత్స్యావతారుని చేయూతవల్లనే బ్రహ్మ సృష్టి చేయ సమర్థుడు అయ్యాడు. కూర్మావతారునిచే ఇంద్రాది సురులకు అమృతం ఇవ్వబడింది. మోహినీరూపుడి చాతుర్యం వల్లనే విష్ణువే సర్వసృష్టికి అధిపతి అని ఒప్పుకోని దైత్యులు, రాక్షసులు మొదలైనవారు, అమరులు కాలేకపోయారు. వరాహరూపుడు పధ్నాలుగు లోకాలనీ హిరణ్యాక్షుడి క్రూరత్వం నుంచి కాపాడితే నరసింహుడు, తన మరణం పగలు-రాత్రి, భూమి-ఆకాశం వంటి ద్వంద్వాలకి అతీతం కనుక తాను అమరుణ్ణే అనుకుని గర్వించిన హిరణ్యకశిపుడిని సంహరించాడు. త్రివిక్రముడి పాద

[4]సంస్కృతంలో ద్వితీయా విభక్తిలో ఉన్న "రామం నమామి" తెలుగులో "రామునికి నమస్కారిస్తాను" అని షష్ఠీ విభక్తి లోకి మారిపోతుంది. అందువల్ల "శిరసాప్రణమ్య" కి పూజించి అనే భావార్థం చూపబడింది. సంస్కృత గద్యలో వర్ణమాల లోని అన్ని అక్షరాలతోనూ మొదలైన పదాలతో వరసగా విశేషణాలు ఉన్నాయి అని గమనించండి.

స్ఫూర్తితో బలికి మూడు లోకాలకీ అధిపతి అవ్వాలనే మోహం తొలగి విష్ణుభక్తుడు అయ్యాడు. ధర్మమే తానైన నరుడు, తపస్సు వల్ల లభించిన వరాల గర్వంతో ఉన్న కుటిల రావణుడిని చంపి, ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే నిన్ను రక్షిస్తుంది, అని నిరూపించాడు. వాసుదేవుడు ఆశ్రితులని రక్షించటానికి కంసుడు మొదలైన రాక్షసులని చంపి, కాళీయుడిని తరిమేసి, ద్రౌపది మానం సంరక్షించి, యశోద, ఇంద్రుడు, బ్రహ్మ, ధృతరాష్ట్రుడు మొదలైన వాళ్ళకి నేనే ఈశ్వరుణ్ణి అని నిదర్శనాలు చూపి, అర్జునుడికి ఏదిధర్మం అనే సంశయం వదిలి నన్నే శరణు వేడమని గీతోపదేశం చేసి, ధర్మాచరణ చేసే పాండవులని రణధర్మం ఉల్లంఘించమని ఆదేశించాడు. అతడే బుద్ధుడై భార్యల పాతివ్రత్యాన్ని కవచంగా చేసుకున్న త్రిపురాసురులని చంపడానికి దుష్టులతో సహవాసమనే దోషం ఉన్న ఆ వనితలకి అత్యాశలు కలిగించి మోసగించాడు. తిరుపతి లోని కోదండ రాముడు కలియుగంలో సమస్త జీవులకు తప్పకుండా అభయం ఇస్తాడు అని కీర్తించి

రామాయ

ఆగమశాస్త్రం ప్రకారం చేయవలసిన షోడశోపచార పూజ బదులు మానస పూజలో భాగంగా కౌశికుడు (విశ్వామిత్రుడు) పరిచిన ఆకులమీద పడుకున్న స్వామికి ఆసనంగా ఈ నమస్కారం.

తండ్రి మాట ప్రకారం[5] తాటకను చంపటానికి విల్లందుకున్న చేతికి ఈ నమస్కారం అర్ఘ్యం. అహల్య శాపవిమోచనం కోసం గౌతముని ఆశ్రమంలో అడుగు పెట్టిన పాదానికి ఈ నమస్కారం పాద్యం. భార్యా సమేతంగా గౌతమునిచే సత్కరింపబడిన వానికి ఈ నమస్కారమే ఆచమనం. చేతిలో శివధనువు చూస్తూ ఇక సీత లభ్యమౌతుంది అనే మధురమైన ఆలోచనతో వికసించిన ముఖానికి ఈ నమస్కారం మధుపర్కం. వివాహ మంగళస్నానానికి తండ్రి అనుమతి కోసం ఆగినవానికి[6] ఈ వందనం స్నానం. సకల లోక అధినేతకు తగిన వస్త్రాభరణాలు ధరించిన వానికి వస్త్రాలకి బదులు ఈ నమస్కారం. గృహస్థాశ్రమం వైపు కదిలిన వానికి ఈ వందనమే యజ్ఞోపవీతం. సుగంధం వెదజల్లే పద్మాలమాల ధరించిన సీత పాణిగ్రహణం[7] చేసినవానికి గంధంగా ఒక వందనం. కస్తూరీ కుంకుమా ధరించిన మైథిలి ముఖాన్ని దర్శించిన వానికి ఈ వందనమే కస్తూరీ తిలకం. తలవంచిన జానకిచే పుష్పమాల వేయించుకున్న వానికి ఈ నమస్కారమే పుష్పం. ధూపదీపాలతో పుష్పమాలలతో అలంకరించిన వివాహవేదిక పైన సీతా సమేతంగా ఉన్న వానికి ఈ వందనమే ధూపం. జమదగ్ని కొడుకు పొగడ్త స్వీకరించిన సీతాపతికి

[5]విశ్వామిత్రుడు, తాటాక స్త్రీ. అయినా చంపు, అంటే రాముడు, నా తండ్రి నీ మాట వినమని నన్ను పంపాడు, అందువల్ల చంపుతాను, అంటాడు వాల్మీకి రామాయణంలో.

[6]వాల్మీకి రామాయణంలో సీత అనసూయకు చెప్పిన మాట.

[7]వివాహవిధులైన పాణిగ్రహణ ముఖసందర్శన వరమాల మొదలైనవి షోడశ ఉపచారాలతో సంధించబడ్డాయి.

ఈ వందనమే కీర్తన కాగా, పట్టాభిషేకం రాత్రి ఉపవాసదీక్షగా హవిశశేషం తిన్నవానికి[8] ఈ నమస్కారమే నైవేద్యం. నిత్యమూ భార్య చేతి తాంబూలసేవనం వల్ల ఎర్రబడ్డ పెదిమలుగల రామునికి ఈ వందనమే తాంబూలం. రాజ చిహ్నాలైన ఛత్ర చామరాలు పట్టుకున్న లక్ష్మణునితో[9] రథమెక్కిన రామునికి సకల రాజోపచారాలకై ఈ నమస్కారం. ఇలా మానసపూజగా పదహారు నమస్కారాలు సమర్పించి

రామాత్

కైక చేతినుంచి చిరునవ్వుతో వల్కలను స్వీకరించిన శాంతమూర్తి వలన, నొసటి కుంకుమ కరిగితే చెక్కిలి పైన తిలకము పెట్టిన[10] శృంగార శేఖరుని వలన, సూర్పణఖ క్షుద్ర కామాన్ని గుర్తించి సోదరుని వరించమని హాస్యం చేసిన చతురుని వలన, పధ్నాలుగు వేల రాక్షస కళేబరాలతో నిండిన భీభత్స రణరంగ సృష్టికర్త వలన, మైథిలిని కోల్పోయిన దుఃఖంలో సకల సృష్టిని బెదిరించిన తాత్కాలిక భయానక మూర్తి వలన, పక్షికి సైతం ముక్తి ఇచ్చిన

[8]ఇదీ వాల్మీకి రామాయణంలో చెప్పిన విషయమే

[9]వాల్మీకి రామాయణం అయోధ్య కాండలో ఈ వర్ణన ఉంది. వనవాసం ముందు రాముడు దశరథుడిని కలవటానికి వెళ్ళే సమయంలో. అదే పట్టాభిషేకంలో ఛత్ర చామరాలు రెండూ లక్ష్మణుడి చేతిలో ఉండవు ఒకటి భరతుడి చేతిలో ఉంటుంది.

[10]వాల్మీకి రామాయణంలో, లంకలో హనుమంతుడికి సీత చెప్పిన మాట

కరుణాసాగరుని వలన, రెప్పపాటులో రావణుని సైన్యం సకలమూ నాశనం చేసిన త్రయంబక (శివ) సమాన వీరమూర్తి వలన, గాయపడిన తమ్ముడినిచూసి, క్రోధంతో రావణుని రథాన్ని ఆయుధాలని నాశనం చేసి యుద్ధభూమి నుంచి తరిమి కొట్టినవాని వలన, దేవతలుసైతం చెయ్యలేకపోయిన అద్భుత కార్యం చేసినవాని వలననే ఈ నవరసభరిత సకలసృష్టి సంభవమైందని చాటి

రామస్య

సుదర్శన చక్రం, ఇతర దివ్య ఆయుధాలు వదిలి కోదండం ధరించిన వాని, పట్టుపీతాంబరాలూ కౌస్తుభమూ ఇతర దివ్యాభరణాలనీ వదిలి జటలూ నారబట్టలూ ధరించిన వాని, ముని వేషం ధరించిన భర్తను చూసి మలిన జీర్ణ వస్త్రాలను స్వీకరించిన సకల దారిద్ర్యములూ నాశనం చేసే దేవిని హృదయంలో ధరించిన వాని, సేతువు నిర్మాణం కోసం భృత్యుడిని వేడుకున్న, సర్వలోకాలనూ నాశనం చేసి మళ్ళీ సృష్టి చేయగలవాని[11], సర్పబంధాలనుంచి విడిపించటానికి భృత్యుడికోసం ఎదురు చూసిన వేయితలల పాము మీద

[11]ఈ మాట వాల్మీకి రామాయణంలో సుందర కాండలో ఉంది. హనుమంతుడు రావణుడి సభలో చెబుతాడు

పడుకుని ఉండే వాని, మనకు హనుమంతుడు ఒక్కడే గతి అన్న జాంబవంతుడి మాటవిన్న[12] సకలలోకాలకూ గతి అని వేదాలు కీర్తించిన వాని, లక్ష్మణుడి ప్రాణాలు రక్షించటానికి ఓషధులు తెమ్మని కపిని పంపిన, సకలజీవుల ప్రాణరక్షకుని, ఆదిదేవుడు నీవని కీర్తించిన ఇంద్ర, బ్రహ్మ, పరశురాములకు నేను దశరథుని కొడుకుని మానవుడిని అని బదులు చెప్పిన[13] సంపూర్ణ నరావతారుని, ధర్మమే సకల లోక సౌభాగ్య కారణమని చూపిన సాటిలేని వైభవముగల విష్ణువు అవతారమైనవాని పాదాలలో శరణం వేడి

రామే
త్యాగరాజు(శివుని) హృదయ పద్మాన్ని వికసింపజేసే సూర్యుని, కైవల్య ముక్తి కన్నా గోపికలై జన్మించటం మేలని ఎంచిన మునులు దర్శించిన సౌందర్య నిధిని, సుతీక్ష్ణ శరభంగులను తమ తపస్సుతో సంపాదించుకున్న ఉత్తమ లోకాలను పాదాలవద్ద అర్పించడానికి పురికొల్పిన

[12]వాల్మీకి రామాయణంలో, ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించితే మొదటిసారి సంజీవినీ పర్వతం తెమ్మని చెప్పే ముందు జాంబవంతుడు అంటాడు. రాముడు విన్నాడో వినలేదో మాత్రం వాల్మీకి చెప్పలేదు.

[13]సీత అగ్ని ప్రవేశం తరువాత, వచ్చిన దేవతలతో రాముడు అంటాడు. బాలకాండలో పరశురాముడు నువ్వే విష్ణువువి అన్నప్పుడు రాముడు బదులు చెప్పలేదు.

విశ్వరూపాన్ని[14], జన్మలని ఉపేక్షించి గుహుని, జటాయువును, శబరిని, విభీషణుని, ధర్మ నిష్ఠాపరులు కనుక సత్కరించిన ధర్మావతారుని, మండోదరీ, తారా సుమిత్రలు జ్ఞాననేత్రాలతో చూసిన క్షీరసాగర శయనుని, యుద్ధంలో మరణించిన వానరులకు సుఖమయమైన పునర్జీవనం ప్రసాదించిన ఔదార్యశాలిని[15], అనుసరించి నడచిన అయోధ్యావాసులు అందరికీ ముక్తినిచ్చిన స్వామి[16] యందు నా మనస్సు లయమౌగాక యని వరము మాత్రం అడుగుతున్న నాకు, ఈ దోషాలుకల వాక్యం తో నిన్ను వర్ణించటానికి పూనుకున్న మూర్ఖునకు, ఈ గద్య యొక్క శ్రోతలకు, పాఠకులకు

హేరామ

ఏ కార్యం ఆరంభించినా అచ్యుత అనంత గోవిందా అంటూ మొదటి నమస్కారం పొందే వాడా, నిత్యమూ కేశవ నారాయణాది పన్నెండు నామాలతో పూజించబడుతూ నమ్మాళ్వార్ మొదలైన

[14]సుతీక్ష్ణుడూ శరభంగుడూ రామునికి తపస్సుతో సంపాదించుకున్న తమ ఉత్తమ లోకాలను ఇవ్వచూపారని వాల్మీకి రామాయణంలో ఉంది.

[15]వాల్మీకి రామాయణంలో దేవతల మాట ప్రకారం సీతను స్వీకరించిన రాముడిని ఇంద్రుడు వరం కోరుకోమంటే రాముడు ఈ వరం అడుగుతాడు.

[16]వాల్మీకి రామాయణంలో ఉత్తర కాండలో ఉంది.

పన్నెండు మంది నిత్యసూరులతో కలిసి దర్శనమిచ్చే వాసుదేవ[17], ముడిచిన పూలమాల ఇచ్చిన గోదాదేవిని ఏలుకొన్నవాడా, అందరికీ ముక్తి మంత్రం ప్రసాదించిన యతిరాజు[18] నమస్కారాలు అందుకొని, త్యాగరాజు మొదలైన సమస్త భాగవతులచే, తిరుమల నంబితో మొదలైన ఆందరు ఆచార్యులచే సత్కారం చేయబడ్డ తిరుపతి కోదండరామా శరణాగతి ప్రసాదించుమా.

[17] నమ్మాళ్వార్ తో కలసి శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో పన్నెండు మంది పరమ భక్తుల్ని, ఆళ్వారులు అంటే ఏలికలు అని పిలుస్తారు. వీరు శాశ్వతంగా విష్ణువు సన్నిధిలో ఉంటారని శ్రీ వైష్ణవ సాంప్రదాయం.

[18]గురువు ఉపదేశించిన అష్టాక్షరీ మంత్రాన్ని అందరికీ రామానుజాచార్యులవారు ఇస్తే నువ్వు నరకానికి పోతావు అంటారు గురువు, నేను ఒక్కడినే పోతే పోతాను. వీళ్ళందరూ స్వర్గానికి పోతారు అన్నారు యతిరాజులు అని వైష్ణవ సాంప్రదాయం.